RNI-TELTEL/2017/72695

3 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :210

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బీజేపీ బిగ్ స్కెచ్..

### గెలుపే లక్ష్యంగా ఆపరేషన్ తెలంగాణ

- పుసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ప్రకటనతో జోష్
- రేపు నిజామాబాద్ లో మోదీ .. ఇందూరు ప్రజాగర్జన
- త్వరలో కరీంనగర్, నిర్మల్ లో సభలకు ప్రణాళిక
- 6న తెలంగాణకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
- 10న రాష్ట్రానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా
- కేంద్ర మంత్రులు, జాతీయ నేతల పర్యటనలకు ప్లాన్
- మోదీ పథకాలను ప్రజలకు చెప్పేలా తీసుకెళ్లేలా ఏర్పాట్లు
- బీఆర్ఎస్ సర్కారుపై విమర్శల దాడి పెంచే యోచన




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణకు బీజేపీ శ్రీకారం చుట్టింది. నిన్న ప్రధాని పాలమూరు సభతో పార్టీ కేడర్ లో జోష్ పెరిగింది. మహబూబ్ నగర్ కు వచ్చిన ప్రధాన మంత్రి పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీని ప్రకటించడం బాగా కలిసి వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. పీఎం ప్రకటన నిజామాబాద్, ములుగు జిల్లాల్లో జోష్ నింపింది. ఇవాళ ఉదయం నుంచి ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. నిజామాబాద్ లో పసుపు రైతులతో కలిసి ఎంపీ అర్వింద్ భారీ ర్యాలీ నిర్వహించడం విశేషం. రేపు ప్రధానమంత్రి నరేంద్ర మ మోదీ నిజామాబాద్ లో నిర్వహించే ఇందూరు ప్రజాగర్జన సభలో పాల్గొననున్నారు. త్వరలోనే నిర్మల్, కరీంనగర్ లలో ప్రధానమంత్రి సభలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర నాయకత్వం చెబుతోంది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ రెడీ అవుతోంది. మరింత మంది జాతీయ నాయకులు తెలంగాణలో పర్యటించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేస్తోంది.

**పసుపు బోర్డుతో ఫుల్ జోష్**

మహబూబ్ నగర్ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పసుపుబోర్డు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించడం, ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు బీజేపీ క్యాడర్ లో కొత్త జోష్ నింపాయి. పసుపుబోర్డు విషయంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారానికి బ్రేక్ పడింది. నిజామాబాద్ లో ఇవాళ రైతులు పెద్ద ఎత్తున పటాకులు కాల్చుతూ, స్వీట్లు పంచుకొంటూ.. పసుపు చల్లుకొంటూ సంబరరాలు చేసుకున్నారు. అటు ములుగు జిల్లాల్లోనూ ట్రైబల్ వర్సిటీ ఏర్పాటుపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

**జాతీయ నేతల పర్యటనలు**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 6న హైదరాబాద్ వస్తున్నారు. ఎన్నికలకు సన్నద్ధం చేయడంతోపాటు గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడమే లక్ష్యంగా ఆయన పర్యటన సాగనుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ నిర్మల్, కరీంనగర్ లలో జరిగే సభల్లో పాల్గొంటారు. 10 వ తేదీన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు తెలంగాణకు చుట్టుపక్కల ఉన్న కర్నాటక, మహారాష్ట్ర, ఏపీకి చెందిన పార్టీ జాతీయ నాయకులను, ఎంపీలు, ఎమ్మెల్యేలను రాష్ట్రానికి వివరాలు 2లో..

## ఎన్ఐఏ ఆకస్మిక సోదాలు.. తెలుగు రాష్ట్రాల్లో కలకలం!

- పౌరహక్కుల నేతలపై ఎన్ఐఏ దృష్టి
- హైదరాబాద్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం కార్యకర్త భవానీ ఇంట్లో సోదాలు
- ఏపీ పౌరహక్కుల నేతలు ఎల్లంకి వెంకటేశ్వర్లు, డా. టీ. రాజారావు నివాసాల్లోనూ తనిఖీలు

వివరాలు 2లో..




## కాంగ్రెస్, ఆప్ మధ్య చిచ్చురేపుతున్న పంజాబ్ డ్రగ్స్ కేసు

హైదరాబాద్(శుభ తెలంగాణ): పంజాబ్ డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్పాల్ సింగ్ ఖైరా అరెస్ట్‌తో విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఆప్, కాంగ్రెస్ మధ్య విభేదా లు నెలకొన్నాయి. ఈ వ్యవహారంపై ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఏ నాయకుడికీ వ్యతిరేకం కాదని, తాము డ్రగ్స్ మహమ్మారికే వివరాలు 2లో..



## అమిత్ షాతో భేటీ అయిన మంద కృష్ణ మాదిగ

### ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోవాలని కోరిన మంద కృష్ణ

### పార్లమెంటులో బిల్లు పెట్టాలని విన్నపం

### భాగస్వామ్య పక్షాలతో కలసి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పిన అమిత్ షా



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలిశారు. సమావేశం సందర్భంగా ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఉన్నారు. ఎన్నో ఎళ్లుగా తాము పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా అమిత్ షాను మంద కృష్ణ కోరారు. సుదీర్ఘకాలం పాటు తమ వివరాలు 2లో..

## పీఆర్‌సీ ఏర్పాటు.. ఉద్యోగులకు మధ్యంతర భృతి




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ న్యూస్ చెప్పింది. ఉద్యోగు లకు పే స్కేల్ చెల్లింపు కోసం పే రివిజన్ కమిటీ ని (పీఆర్సీని) నియమించా లని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు కమిటీ చైర్మన్‌గా ఎన్ శివశంకర్ (రిటైర్డ్ ఐఎఎస్), సభ్యుడిగా బీ రామయ్య (రిటైర్డ్ ఐఏఎస్) వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రైతుల జీవితం అంధకారమే



హైదరాబాద్(శుభ తెలంగాణ): దత్తత తీసుకున్న నల్గొండ రూపురేఖలు ఏడాదిలో మార్చాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని మంత్రి కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ ఆదేశాలతో తాము పట్టణంలో పాదయాత్ర చేసి.. సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ ఐటీ హాబ్ రూపు దిద్దుకుందన్నారు. నిధులు ఇచ్చింది కేసీఆర్ అయితే.. వివరాలు 2లో..

## కేసులు పెట్టినా తగ్గేదేలే ..


### బీఆర్ఎస్‌కు మైనంపల్లి వార్నింగ్




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని..వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవదన్నారు కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. తాను కాంగ్రెస్ చేరిన తర్వాత తన అనుచరులపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే తన అనుచరులపై అక్రమ కేసులు ఆపకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ తమపై రోజుకు వందల కేసులు పెట్టినా.. వెనక్కి తగ్గేది లేదన్నారు. కేసీఆర్ సర్కారు వివరాలు 2లో..

## తెలంగాణలో 32 స్థానాల్లో జనసేన పోటీ

- తెలంగాణలో మరో రెండు నెలల్లో ఎన్నికలు
- కసరత్తులు ముమ్మరం చేసిన పార్టీలు
- తాము పోటీ చేసే స్థానాలను ప్రకటించిన జనసేన
- గ్రేటర్ హైదరాబాదులో 9 స్థానాల్లో పోటీ




హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో మరి కొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. హాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోన్న అధికార బీఆర్ఎస్ పార్టీ.. ఇప్పటికే 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించి ఎన్నికల శంఖారావం పూరించింది. ఈ సారి ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తోన్న కాంగ్రెస్, బీజేపీ గెలుపు గుర్రాల వేటలో నిమగ్నమయ్యాయి. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పుంజుకోవడంతో వివరాలు 2లో..

## మహారాష్ట్రలో విషాదం.. ప్రభుత్వ ఆస్పత్రిలో 24 మంది మృతి



హైదరాబాద్(శుభ తెలంగాణ): మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో విషాదం చోటుచేసుకుంది. ఠాణే ప్రభుత్వ ఆస్పత్రి దుర్ఘటన మరువక ముందే తాజాగా నాందేడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో మరో దారుణం బయటపడింది. ఒకేరోజు 24 మంది మృతిచెందడం ఆందోళన కలిగిస్తోంది. మృతుల్లో 12మంది నవజాత శిశువులు ఉన్నారు. ఆస్పత్రిలో ఔషధాలు, సిబ్బంది కొరత వల్లే ఈ విషాదం జరిగిందని తెలుస్తోంది.గడిచిన 24 గంటల వ్యవధిలో ఆస్పత్రిలో 24 మంది మృతిచెందగా.. 12 మంది నవజాతా శిశువులు ఉన్నారు. వీరిలో ఆరుగురు మగ శిశువులు ఉండగా.. మరో ఆరుగురు ఆడశిశువులు ఉన్నట్టు ఆస్పత్రి డీన్ శంకర్‌రావు చవాన్ వెల్లడించారు. మిగతా 12 మంది పలు వ్యాధులు, ముఖ్యంగా పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. ఆస్పత్రిలో పలువురు సిబ్బందిని బదిలీ చేయడంతో రోగులకు సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఈ ఘటనపై విపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మూడు ఇంజిన్ల (బీజేపీ, ఏక్‌నాథ్ శిందే- శివసేన, ఎన్సీపీ- అజిత్ వర్గం) ప్రభుత్వమే ఈ మరణాలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# తెలంగాణలో 32 స్థానాల్లో జనసేన పోటీ

- మొదటి పేజి తరువాయి

ఈ సారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో పోటీకి జనసేన సిద్ధం కావడం సంచలనంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఆ నియోజక వర్గాలకు ఇన్ చార్జ్‌లను నియమించి.. ఎన్నికల కసరత్తు స్టార్ట్ చేసినట్లు తెలిపింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరా హోరి తప్పదనుకుంటున్న క్రమంలో.. ఎన్నికల యుద్ధంలోకి జనసేన ఎంట్రీ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

**జనసేన పోటీ చేసే 32 స్థానాలివే:**

తెలంగాణలో పోటీ చేయబోయే 32 స్థానాల లిస్ట్‌ను సోమవారం జనసేన ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా నియోజకవర్గాల జాబితాను విడుదల చేసింది. కూకట్‌పల్లి, ఎల్బీనగర్, నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, కొత్తగూడెం, ఉప్పల్, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, రామగుండం, జగిత్యాల, నకిరేకల్, హుజూర్‌నగర్, మంథని, కోదాడ, సత్తుపల్లి, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, మల్కాజిగిరి, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లందు, మధిర స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు.

**బీజేపీతో పొత్తు..?**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటామని జనసేన ప్రకటించడంతో.. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన.. తెలంగాణలో బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఈ ప్రభావం ఫలితాలపై ఎఫెక్ట్ చూపించవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో గతం కంటే బలంగా పుంజుకున్న బీజేపీ.. జనసేన పార్టీతో కలిసి పోటీ చేస్తే రిజల్ట్ అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. జనసేన బరిలో ఉంటామని ప్రకటించిన 32 స్థానాల్లో కొన్నింట్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయి. దీనికి తోడు జనసేన బలం కూడా తోడైతే.. అక్కడ ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పవన్ కల్యాణ్‌కు అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుంటే పవన్ కల్యాణ్ ఇమేజ్ కూడా ఈ పార్టీలకు కలిసిరానుంది. అయితే, ప్రస్తుతానికి తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామని జనసేన పార్టీ ప్రకటించింది. ఒక వేళ ఎన్నికల చివరి నాటికి నాటికి ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చిగురిస్తే మాత్రం.. ఫలితాలపై ప్రభావం చూపించవచ్చు. ఇక, తెలంగాణలో జనసేన 32 చోట్ల బరిలో ఉంటామని ప్రకటించడంతో ఆ నియోజకవర్గాల్లో ఏ పార్టీకి తీరని నష్టం జరుగుతుందో వేచి చూడాలి.

# కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రైతుల జీవితం అంధకారమే

- మొదటి పేజి తరువాయి

నల్గొండ రూపురేఖలు మార్చింది ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండను కేసీఆర్ దత్తత తీసుకుంటే... అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చూసుకుని అద్దంలా తీర్చిదిద్దారని చెప్పారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కోతల రాయుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డి చేసి చూపించారని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పని తీరు చూసి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మెదడు దెబ్బతిందన్నారు. పూటకో మాట మాట్లాడే కోమటిరెడ్డి మాటలను ఎవరూ పట్టించుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రైతుల జీవితం అంధకారం అవుతుందని, మూడు గంటల కరెంటే దిక్కవుతుందన్నారు. సీల్డ్ కవర్ సీఎంలా ఏడాదికి ఒకరు చొప్పున ఐదుగురు ముఖ్యమంత్రులు మారుతారని చెప్పారు. ఆకాశం నుండి పాతాళం దాకా కుంభకోణాలు గ్యారెంటీ అన్నారు.

నల్లగొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.1300 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు మంత్రి కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ నేతలు నల్లగొండ జిల్లాను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రతి పౌరుడికి రూ.15 లక్షలు ఇస్తామని చెప్పిన మోదీ ఇచ్చారా..? అని ప్రశ్నించారు. చాలామంది ఎన్నికల సమయంలో వస్తుంటారని, వారి మాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. నల్లగొండ టౌన్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మరో రూ.700 కోట్ల నిధులతో నల్గొండ మున్సిపాలిటీలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ వెంట మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేర్చాలి




మహాత్మగాంధీజీ ఆశయాల ను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా వారి బాటలో నడవడమే ప్రతి భారతీయుని విధి అని, అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి పేర్కొన్నారు.

గాంధీజీ 154వ జయంతి పురస్కరించుకొని కూకట్పల్లి ఒకటో రోడ్ లో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం సత్యం, అహింస అనే ఆయుధాలతో, ఒక గొప్ప వ్యక్తిత్వంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పడగొట్టి, దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని అన్నారు. అంతేకాక పరిశుభ్రత గురించి గాంధీజీ వివరించారని, భారత దేశం పరిశుభ్రంగా ఉండాలనే ఆకాంక్షతో చీపురు చేతబట్టి మురికివాడలు శుభ్రం చేశారన్నారని పేర్కొన్నారు. దేశాన్నంతటినీ ఏకధాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఘనత గాంధీకే దక్కుతుంది అన్నారు. గాంధీజీ చూపిన బాటలో మన మందరం నడవాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి అహింస మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, తుమ్ వేణు, తుమ్ సంతోష్, జి. జనా ర్ధన్, సతీష్, రేష్మ, కల్పనా, జ్యోతి, మారుతీ, సుధాకర్ రెడ్డి, చిన్ను పాషా, గణేష్, చోట మొయిజ్, కృష్ణ రాజపుత్,అరవింద్ రెడ్డి, ఫనేందర్,జంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తాం




గాంధీ జయంతి సందర్భంగా కోదాడలో సిఐటియు ఆధ్వర్యంలో గాంధీ గారికి సమస్యలతో కూడిన మెమొరాం డాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు రాష్ట్రంలో ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం ఉండకుండా నిరసన తెలియజేస్తున్న చూసిచూన్నట్టుగా వ్యవహరిస్తున్నారని నియంతల వ్యవహరిస్తున్న కేసీఆర్ గారికి మధ్యాహ్న భోజన కార్మికులు తగిన బుద్ధి చెబుతారని గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కనీస వేసిన 18 వేల రూపాయలు ఇచ్చేంతవరకు ఈ పోరాటం ఈ నిరవధిక సమ్మె కొనసాగిస్తామని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు గీత, అన్నపూర్ణమ్మ ,తిరుపమ్మ, వెంకటరమణ, సైదమ్మ భారతమ్మ, కుసుమ బుజ్జి సైదమ్మ ,నాగమణి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం సిద్ధించడంలో ప్రముఖ పాత్ర గాంధీజీది



భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ప్రముఖ పాత్ర మహాత్మా గాంధీజీది అని వివేకానంద గారి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. డివిజన్ పరిధిలోని

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లండన్ లో తన న్యాయ విద్యా పూర్తి చేసుకొని దేశానికి తిరిగి వచ్చిన గాంధీ కి ఆంగ్లేయుల అరాచకాలు దర్శనమిచ్చాయి. అప్పుడే దేశానికి స్వాతంత్రం తీసుకురావాలని పట్టుదలతో సత్యం,ఆహింసా ను తన ఆయుధంగా మార్చుకొని శాంతి యుతంగా రక్తం చిందించకుండా విదేశీ వస్తు బహిష్కరణ,సహాయ నిరాకరనోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, ఇలా అనేక పోరాటాలు చేసి ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని కలుగజేసి స్వాతంత్ర్యం సిద్ధించడంలో ప్రముఖ పాత్ర వహించారని అన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 1945 స్వాతంత్రం దించడమా లేకపోతే మరణమ అని భావించి ఉద్యమాన్ని ఉగ్రరూపానికి తీసుకువచ్చి స్వాతంత్రం రావడానికి కారణమయ్యారని తెలిపారు. అధ్యక్షులు పురందరెడ్డి, కార్యదర్శి రాంచంద్రావు ఆధ్వర్యంలో సుమారు 20 మందికి సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్మాన గ్రహితులకు శాలువా మెమంటూ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రవి కిరణ్ ,జలంధర్ రెడ్డి, డాక్టర్ వంశీధర్ రెడ్డి, డాక్టర్ క్రాంతికిరణ్, లక్ష్మీనారాయణ, కిషోర్ ,కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎమ్మె కరీం అన్నారు. మహాత్మ గాంధీ జయంతిని పురస్కరి చుకుని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి ఒకటో నెంబర్ రోడ్డులో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించా లని, జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ రంజిత్, జై కుమార్, నరసిం హారావు, శ్రీనివాస్, కిరణ్, నరసింహ యాదవ్, తిరుపతి, వెంకట్రావు, నవీన్ రెడ్డి, గంగరాజు, సతీష్, క్రాంతి, చంద్ర, ఆనంద్, హరి, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కేసులు పెట్టినా తగ్గేదేలే ..

- మొదటి పేజి తరువాయి

మీడియాను కూడా ఇబ్బందులకు గురి చేస్తోందని మైనంపల్లి హన్మంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కు మరోసారి అధికారం ఇస్తే తెలంగాణలో బ్రిటిష్ పాలన చూడబోతామని ప్రజలను హెచ్చరించారు. రాబోయే ఎలక్షన్లలో తెలంగాణలో సైలెంట్ ఓటింగ్ జరగనున్నదని.. ప్రజలు అధికార బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మైనంపల్లి కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మైనంపల్లి హనుమంత రావుకు కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. హనుమంత్ అన్నా జిందాబాద్ అనే నినాదాలతో ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలు మారుమోగాయి.శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మైనంపల్లి అనుచరులు కార్లలో బయలుదేరగా..వారిని శంషాబాద్– బెంగళూర్ జాతీయ రహదారిపై పోలీసులు అడ్డగించారు. పోలీసులను నుంచి కార్యకర్తలు, అభిమానులు తప్పించుకుని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తరలివచ్చి మైనంపల్లికి స్వాగతం పలికారు.

# అమిత్ షాతో భేటీ అయిన మంద కృష్ణ మాదిగ

- మొదటి పేజి తరువాయి

పోరాటం కొనసాగుతోందని... దీనికి న్యాయమైన ముగింపు ఇవ్వాలని విన్నవించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన బిల్లును త్వరలోనే పార్లమెంటులో పెట్టాలని కోరారు. మంద కృష్ణ విన్నపం పట్ల అమిత్ షా సానుకూలంగా స్పందించారు. భాగస్వామ్య పక్షాలతో చర్చింది తగు నిర్ణయాన్ని తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఈ నెల 7వ తేదీ నుంచి ఆలంపూర్ నుంచి తెలంగాణలో పాదయాత్ర చేయనున్నట్టు మంద కృష్ణ ప్రకటించారు.

## ఎన్ఐఏ ఆకస్మిక సోదాలు..

# తెలుగు రాష్ట్రాల్లో కలకలం!

తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ ఆకస్మిక సోదాలు నిర్వహించడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. మానవ హక్కుల ఉద్యమంలో కీలకంగా ఉన్న కొందరిపై ఎన్ఐఏ నిఘా పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తనిఖీలకు తెరలేపింది. హైదరాబాద్‌లోని అమరుల బంధుమిత్రుల సంఘం కార్యకర్త భవానీ ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. విద్యానగర్‌లో అడ్వొకేట్ సురేష్ ఇంట్లో కూడా తనిఖీలు చేశారు. నెల్లూరులోనూ ఎన్ఐఏ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఉస్మాన్ సాహెబ్‌పేటలోని ఏపీసీఎల్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు నివాసంలో ఎన్ఐఏ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఎల్లంకి వెంకటేశ్వర్లు రెండు దశాబ్దాలుగా పౌరహక్కుల ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరులో పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. టీ. రాజారావు నివాసంలో ఎన్ఐఏ బృందం సోదాలు చేపట్టింది. తెల్లవారుజామున 5 గంటలకే తనిఖీలు ప్రారంభించారు. రాజారావు ఇంటితో పాటూ ఆయన ఆసుపత్రి పరిసరాల్లో ప్రత్యేక బలగాలను భారీగా మోహరించారు.

# కాంగ్రెస్, ఆప్ మధ్య చిచ్చురేపుతున్న పంజాబ్ డ్రగ్స్ కేసు

- మొదటి పేజి తరువాయి

వ్యతిరేకమని చెప్పారు. ఈ ప్రచారంలో అన్ని పార్టీలూ కలిసిరావాలని కేజ్రీవాల్ పిలుపునిచ్చారు.పంజాబ్‌లోని పటియాలాలో సోమవారం (అక్టోబర్ 2న) నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేజ్రీవాల్ మాట్లాడారు. డ్రగ్ స్మగ్లింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ బడా వ్యక్తి మూడు రోజుల క్రితం అరెస్ట్ అయ్యారని, ఈ పార్టీలన్నీ సీఎం భగవంత్ మాన్‌ను నిందిస్తున్నాయని చెప్పారు. తమ పోరాటం ఏ ఒక్క పార్టీపైనో, నాయకుడిపైనో కాదని, డ్రగ్ మహమ్మారిపైనే తాము పోరాడుతున్నామని కేజ్రీవాల్ చెప్పారు. డ్రగ్ కల్చర్ యువత భవిష్యత్‌ను పాడు చేస్తోందని చెప్పారు. మీ పార్టీలో ఎవరైనా డ్రగ్స్ దందా చేసే వారుంటే వారిని వెంటనే మీ పార్టీల నుంచి తొలగించండని కేజ్రీవాల్ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# పీఆర్‌సీ ఏర్పాటు.. ఉద్యోగులకు మధ్యంతర భృతి

- మొదటి పేజి తరువాయి

సీఎం కేసీఆర్ నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఆరు నెల్లలోపు నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఉత్తర్వుల్లో సూచించింది. పీఆర్సీకి బాధ్యతలు నిర్వర్తించేందుకు కావాల్సిన నిధులను, సిబ్బందిని సమకూర్చాలని ఆర్థికశాఖను ఆదేశించింది. 5 శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# బీజేపీ బిగ్ స్కెచ్.. గెలుపే లక్ష్యంగా ఆపరేషన్ తెలంగాణ

- మొదటి పేజి తరువాయి

తీసుకొచ్చిన ప్రచారం చేయించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు.. వాటిలో కేంద్ర వాటాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తోంది.

**బీఆర్ఎస్ పై విమర్శల దాడి**

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టే చర్యలకూ త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. సీఎం కేసీఆర్ పై.. సర్కారు అవినీతిపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించేందుకు ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ కు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అస్త్రాలు సిద్ధం చేసకున్నది.

**అమిత్ షాకు రిపోర్ట్ కార్డ్**

తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, చేపట్టిన కార్యక్రమాలపై బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఇవాళ ఉదయం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు రిపోర్ట్ కార్డు సమర్పించారు. గెలుపు కోసం ప్లాన్ చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

TELTEL/2017/72695
శుభ తెలంగాణ
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
3 అక్టోబర్ 2023
www.subhatelangana.in


## తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ పురపాలక సంఘం అభివృద్ధికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో చర్చించి ఈ మేరకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర పట్టణ మౌలిక వసతులకల్పన అభివృద్ధి కార్పొరేషన్(%ఖఖీ×ణజ%) ద్వారా ఈ నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. శరవేగంగా విస్తరిస్తున్న తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అనేక కొత్త కాలనీలు వెలుస్తున్నాయని వీటి అభివృద్ధికి అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్, ఇంజాపూర్, కమ్మగూడ, తొర్రూర్, కోహెడ, మునుగనూర్, ఉమరా?న్ కూడా పరిధిలోని వివిధ కాలనీలు బస్తీలలో అభివృద్ధి పనులకు ఈ నిధులు వినియోగిస్తామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు, బిటి రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు 42 పనులు చేపట్టే విధంగా ఈ నిధులు మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

## శేరుగూడలో ఘనంగా 154వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

- హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి..




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరుగుడా గ్రామంలో మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బ్లాక్, మున్సిపల్, మండల స్థాయి నాయకులు, నియోజకవర్గ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ కమిటీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ సమావేశంలో పాల్గొన్న: కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం భవనం నందు రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం వారు నిర్వహించిన సమావేశంలో స్థానిక డివిజన్ నవజీవన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 154వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీ సీనియర్ సిటిజన్ సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ సీనియర్ సిటిజన్ ఫోరం ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయం అని రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి ఎడు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషని ఏమని వారు తెలిపారు. అనంతరం కాలనీలోని 70 నిండిన సీనియర్ సిటిజన్ సభ్యులను వారు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు హరినాథ్ బాబు, కాలనీ అధ్యక్షులు నరసయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సంఘీ అశోక్, కోట రవీందర్, యాదగిరి, చిన్న, బుచ్చి రెడ్డి, శేఖర్ రెడ్డ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలను తీసివేయించిన తాశీల్దార్.



**శుభ తెలంగాణ :** గూడూరు మండలంలోని నాయక్ పెల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 15 గల 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. ఆ భూమిలో కొంతమంది అక్రమంగా స్వాధీనపర్చుకోవడానికి గుడిసెలు వేయడంతో విషయం తెలుసుకున్న గూడూరు మండల తాసిల్దార్ అశోక్ కుమార్ స్థలానికి చేరుకొని అక్కడ వేసిన గుడిసెలను తీసివేశారు. ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడానికి గాని సాధన పరచుకోవడానికి సాహసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అశోక్ కుమార్ తెలిపారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది

### మంత్రి పట్నం మహేందర్ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: శేర్లింగంపల్లి శుభ తెలంగాణ :** పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

సోమవారం చేవెళ్ల నియోజక వర్గం శంకర్ పల్లిలో 1,512 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి రూపుదిద్దుకున్నదే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అని అన్నారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇండ్లు నిర్మించి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పేదింటి ఆత్మగౌరవాన్ని పెంచేలా 'ఇది నా ఇల్లు' అని తలెత్తుకొని తిరిగేలా సకల సౌకర్యాలతో చక్కటి సౌధాలను నిర్మించి రూపాయి కూడా చెల్లించే అవసరం లేకుండా అద్భుతమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు దశల వారీగా పూర్తి ఉచితంగా పంపిణీ చేస్తున్నదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టిందని, నిర్మించిన గృహాలను ఎంతో పారదర్శకంగా

రాజకీయ ప్రమేయం లేకుండా, పార్టీలకు అతీతంగా ర్యాండమైజేషన్ విధానంలో ఆన్‌లైన్ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి అందజేస్తున్నదని అన్నారు.

మూడో విడుతలో భాగంగా

ఈ రోజు చేవెళ్ల నియోజక వర్గం శంకర్ పల్లిలో 1512 మందికి గృహాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

అనంతరం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో అహింస, సత్యాగ్రహంతో మహాత్మా గాంధీ ముఖ్య పాత్ర పోషించారని, తెలిపారు.

## మత్స్యాద్రి వేములకొండను నూతన మండలంగా ఏర్పాటుకు ఫలించిన ప్రయత్నం....

### నూతన మండలంగా ఏర్పాటుకు సుముఖత తెలిపిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మత్స్యాద్రి వేములకొండను చుట్టుపక్కల ఉన్నటువంటి 10,12 గ్రామాలను కలుపుకొని నూతన మండలంగా ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పైళ్లాశేఖర్ రెడ్డి, మీడియా ద్వారా ఈ విషయం తెలుసుకున్న వేములకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బండి రమేష్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ :** శేర్లింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బండి రమేష్ క్యాంప్ కార్యాలయం అవరణంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారు. ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికింది. కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారు. అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి. అయినా వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారత దేశం గర్వించదగిన మహనీయులలో మహాత్మా గాంధీ ఒకరు అని చెప్పేకంటే.. అందరికంటే ముందుంటారు అని చెప్పొచ్చు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది. అందుకే ఆయన మహాత్ముడు అయ్యారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, మురలీధర్ రావు, తెప్ప బాలరాజు ముదిరాజ్, కృష్ణ గౌడ్, సత్యా రెడ్డి, అంజత్ అమ్ము,సత్తయ్య,ఉమేష్, దేవేందర్ రావు, పూజ, వెంకటేశ్వరరావు, వాసు, సుబ్బారెడ్డి,సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మదినగూడ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ :** జాతిపిత,మహాత్మా గాంధీ విగ్రహానికి పులమాల వేసి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ....మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

ఈరోజు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ ,పాపిరెడ్డి నగర్ డివిజన్ల లోని మదీనాగూడా , దీనబందు కాలనీలలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింస అనే అయుధంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాల ద్వారా పోరాడచ్చు అని ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి పోరాడే పటిమను నింపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అందరూ మహాత్మాగాంధీ ఆశయాలను , జీవన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేశ్వర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి , కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ యాదవ్, శ్రీశైలం, చంద్ర మోహన్ ,చంద్రయ్య , రమణయ్య , ఆకుల లక్ష్మణ్ , రాజేష్ గౌడ్ ,రమేష్ , అశోక్, గణేష్ ముదిరాజ్, యాదగిరి , సుబ్బారెడ్డి, రెడ్యా నాయక్ , రాజు , నంద గోపాల్ ,బాలాజీ , నరేష్ , మల్లేష్, శివ ,రాజేష్ , గోపి , ప్రేమ్ శేకర్, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులతో సమావేశం అయిన

### కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి...!



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** గత నెల రోజులుగా హయత్ నగర్ పాత రోడ్లో జరుగుతున్న డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం వనస్థలిపురం సంపూర్ణ వద్ద ఉన్న జలమండలి కార్యాలయంలో డిజిఎం వేణుగోపాల్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు హయత్ నగర్ డివిజన్లో పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు వెంటనే పూర్తి చేయాలని, ముఖ్యంగా హయత్ నగర్ పాత రోడ్ లో జరుగుతున్న డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, గత నెల రోజులుగా నిలకడగా నడుస్తున్న ట్రంక్ లైన్ పనుల వల్ల హయత్ నగర్ డివిజన్ వాసులు, వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలపడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు నాయక్, బీజేపీ నాయకులు సంఘీ అశోక్, ఎర్రవెలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

- ముఖ్యంగా అతిథిగా కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పంజాలరామాంజనేయులు గౌడ్



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బీబీనగర్ గ్రామ పంచాయతి దగ్గర మహాత్మ గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసీ ఘనంగా నివాళి అర్పించిన భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వారు,భారతదేశానికి చేసిన సేవలను మరువలేనివి ఆయన స్ఫూర్తితో అందరూ ముందు నడవాలని కోరుకుంటున్నాను అని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

- రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు



**వలిగొండ శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎల్లమ్మ గుడి కి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు తదనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు జిల్లా నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించి 500 మంది కార్యకర్తలతో ఇంటింటికి గడపగడపకు షాప్ కు బోనగిరిలోని ప్రతి కాలనీలో తిరుగుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పథకాలను వివరిస్తూ గడపగడపకు తిరిగినారు తర్వాత వినాయక చౌరస్తా వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆరూ పథకాలు అందరికీ తెలిసే విధంగా వివరించినారు వచ్చేది తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే అని ప్రతి కార్యకర్త చేయి గుర్తుకు ఓటు వేసి తెలంగాణలో కొనసాగుతున్న టిఆర్ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడాలని మాట్లాడినారు.ప్రతి కార్యకర్తకు నేను అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ కార్యకర్త అధైర్య పడవద్దు అని ప్రెస్ మీట్ లో మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వచ్చినారు.

## గాంధీజీ కీ పూలమాలలు వేసిన బిఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలు.


- 154వ జయంతి వేడుకలు.





**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండల కేంద్రంలో గాంధీజీ జయంతి ఉత్సవాలు బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు 154వ వేడుకలు ఘనంగా పూలమాలలు వేసి నిర్వహించడం జరిగింది. గాంధీజీ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దేశానికి స్వాతంత్రం రావడానికి ముందడుగు వేసిన స్వతంత్ర ఉద్యమ నాయకుడు అని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు,ప్రముఖులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమం గాంధీ సెంటర్ లో గల గాంధీ విగ్రహనికి పూల మాలలు వేసి అయన సేవలని కొనియాడారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్యయాదవ్ మాట్లాడుతూ అహింసా పద్ధతిలో భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు గాంధీజీ అని అయన అందుకే భారత జాతి పిత గా పిలువబడుతున్నారు అయన ఆశయ సాధన కోసం మనం అందరం పార్టీకోసం పాటు పడి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రాపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, బాలజీపేట గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్,రాసమల్ల నాగశ్వర్ రావు,బండి యాదగిరి గౌడ్, గౌరరం గ్రామాషాఖ అధ్యక్షులు సాంబశివరావ్, గౌరీశెట్టి వెంకన్న, తిరుమల సుధాకర్ రెడ్డి,కొయ్యగురి రామకృష్ణ రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ, రామచంద్రపురం కార్యదర్శి సామ్యా, మాన్సింగ్,పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

**ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి నివాళులర్పించారు..**



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** నాగోల్ డివిజన్ లో కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి ఆధ్వర్యంలో మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ని ఒక క్రమ పద్ధతిలో ఆర్గనైజ్డ్ గా నడిపించడంలో గాంధీ గారి కృషి చాలా ఉందన్నారు.

నేడు కాంగ్రెస్ లో గాంధీ సుదీర్ఘమైన నాయకత్వం వల్ల దేశం నలుమూలలా జాతీయవాదం పటిష్టమై అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, కార్మికులు స్వచ్ఛందంగా ఆంగ్లేయులపై పోరాడడానికి ముందుకొచ్చారు. నేడు రాహుల్ గాంధీ పటిష్టమైన నాయకత్వంలో దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను అంతమొందించి కాంగ్రెస్ ని గెలిపించడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు మల్లారపు శ్రీనివాస్, ఎస్టీ సెల్ చైర్మన్ రమేష్ నాయక్, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, సూర్య చింటూ, నరేందర్ రెడ్డి, శ్రీను, ఫయాజ్, సంగీత, యాదమ్మ, తోకటి కిరణ్, కారుకొండ శివ, గాదె కృష్ణా రెడ్డి, శ్రీను, దీప్లనాయక్, నితిన్, భరత్, కరీం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహణ

- మండల అధ్యక్షుడు పాశంసత్తిరెడ్డి.ఆధ్వర్యంలో



**వలిగొండ శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలోని వెల్వర్తి రోడ్డులో మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి అహింసా మార్గం ద్వారా భారతీయులకు స్వాతంత్రం సాధించి పెట్టిన జాతిపిత అని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు మాజీ ఎంపీపీ సత్యనారాయణ మాజీ మార్కెట్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మండల కోర్ కమిటీ సభ్యుడు బద్దం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనకల కృష్ణయ్య మాజీ ఎంపీటీసీ సతీష్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోల్ల శ్రీనివాస్ పాలకూర్ల వెంకటేశం కాసుల వెంకన్న పాశం స్వామి పులిపాల్పుల రాములు జంగం శంకర్ గోకారం పాండు తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం ఏఐటియుసీ

**జిల్లా అధ్యక్షుడు అజయ్ సారధి రెడ్డి**

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి అజయ్ సారధి రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం చెల్లించాల్సిన వేతనాలతో పాటు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నా టిఎ, డిఎ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. జిల్లాలో తప్పుడు ప్రచారం చేయడంలో అధికారులు అత్యుత్సాహం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తోటి మహిళ ఉద్యోగులని చూడకుండా వేధింపులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలు అంగన్వాడీ సెంటర్ల తాళాలు అధికారులే దొంగల్లాగా పగలకొట్టారని మండి పడ్డారు. సెంటర్ల తాళాలు పగలకొట్టడం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికలలో బుద్ధిచెప్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసీ నాయకులు వీరన్న, అంగన్వాడి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు లలిత, శ్రావణి, చంద్రకళ, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సలహా




**శుభ తెలంగాణ :** భారత ఎన్నికల సంఘం 04.10.2023న 05:30 గంటల నుండి 08:30 గంటల మధ్య "సైక్లింగ్ టు ఓట్ మరియు వాకథాన్ అవగాహన కార్యక్రమాన్ని" నిర్వహిస్తోంది, ఈ కార్యక్రమం కేబుల్ బ్రిడ్జ్ మరియు పరిసరాల్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈవెంట్ సమయంలో సాధారణ ట్రాఫిక్ కోసం కేబుల్ వంతెన మూసివేయబడుతుంది.

ట్రాఫిక్ సజావుగా సాగేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 04.10.2023న 05:30 గంటల నుంచి 08: 30 గంటల మధ్య ట్రాఫిక్ సజావుగా సాగేలా విస్తృత ఏర్పాట్లు చేశారు.

సైక్లింగ్ మరియు వాకథాన్ మార్గం: కేబుల్ బ్రిడ్జ మధ్య నుండి ఇనార్బిట్ మాల్ మై హోమ్ అబ్రా యూ మలుపు ఐటీసీ కోహినూర్ కేబుల్ వంతెన మధ్యలో ఉంటుంది.

1.ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్‌లు: మళ్లింపు
రోడ్ నెం 45 గచ్చిబౌలి కేబుల్ వంతెన మీదుగా –రోడ్ నంబర్ 45 నుండి కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలి వైపు వచ్చే ట్రాఫిక్ కావూరి హిల్స్, మాదాపూర్ ఎల్ అండ్ ఓ పి ఎస్ ఎడమ మలుపు సి ఓ డి జంక్షన్ నేరుగా సైబర్ టవర్‌ల నుండి మళ్లించబడుతుంది.
2.కేబుల్ వంతెన వైపు జీవ వైవిధ్యం- బయో డైవర్సిటీ జంక్షన్ నుండి కేబుల్ వంతెన వైపు వచ్చే ట్రాఫిక్ సైబర్ లోయర్స్- సి ఓ డి వైపు మళ్లించబడుతుంది. రోడ్ నెం. 45.
3.మీనాక్షి జంక్షన్ కేబుల్ వంతెన వైపు-
మేనాక్షి జంక్షన్ నుండి కేబుల్ వంతెన వైపు వచ్చే ట్రాఫిక్ ఐకేఆ రోటరీ లెఫ్ట్ సైబర్ టవర్స్- సి ఓ డి- రోడ్ నంబర్ 45 నుండి మళ్లించబడుతుంది.

**రోడ్డు మూసివేసే పాయింట్లు:**
1.కేబుల్ బ్రిడ్జ్ అప్ %ది% డౌన్ ర్యాంప్‌లు-
రోడ్డు నంబర్ 45 నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మాదాపూర్ ఎల్అండ్ఓ పీఎస్ వైపు మళ్లిస్తారు.
2. సి ఓ డి జంక్షన్, ఐటీసీ కోహినూర్ బ్యాక్ సైడ్ రోడ్ కేబుల్ బ్రిడ్జి వైపు, మై హోమ్ అబ్రా, టి-హబ్ సి-గేట్ వైపుఈ లేన్‌లు మూసివేయబడతాయి మరియు ట్రాఫిక్ నాలెడ్జ్ సిటీ రోడ్ - డల్లాస్ సెంటర్ రోడ్ స్కైవ్యూ లేన్ - ఎన్ సి బి జంక్షన్ .
3. ఐకేఆ రోటరీ కేబుల్ బ్రిడ్జ్ వైపు ౧- బయో-డైవర్సిటీ జంక్షన్ నుండి వచ్చే ట్రాఫిక్ సైబర్ వైపుకు మళ్లించబడుతుంది- సి ఓ డి- రోడ్ నంబర్ 45.
4.కేబుల్ బ్రిడ్జ వైపు మైండ్ స్పేస్ రోడ్ ౧-మైండ్ స్పేస్ నుండి వచ్చే ట్రాఫిక్ సైబర్ వైపుకు మళ్లించబడుతుంది- సి ఓ డి- రోడ్ నంబర్ 45.
5. ఐకేఆ ఫ్లైఓవర్ మూసివేయబడుతుంది-మేనాక్షి జంక్షన్ నుండి వచ్చే ట్రాఫిక్ ఐకేఆ రోటరీ సైబర్ టవర్స్- సి ఓ డి- రోడ్ నెం. 45 వద్ద మళ్లించబడుతుంది.

**భారీ వాహనాల పరిమితి:**
గమనిక: 04.10.2023 మంగళవారం నాడు 05:30 గంటల నుండి 08:30 గంటల వరకు భారీ వాహనాలు అంటే ట్రక్కులు, లారీలు, డీసీఎం లు ఆర్ఎంసి మరియు వాటర్ ట్యాంకర్‌లు ఈ క్రింది రహదారులపై "ఓటుకు సైకిల్ తొక్కడం మరియు వాకథాన్ అవగాహన కార్యక్రమం" దృష్ట్యా పై మార్గాలలో అనుమతించబడవు. .
1. సి ఓ డి నుండి దుర్గం చెరువు వరకు.
2. ఐ టి సి కోహినూర్ నుండి ఐకేఆ రోటరీకి
3. ఐకేఆ రోటరీ నుండి ఐ టి సి కోహినూర్ వరకు.
పైన పేర్కొన్న రహదారులపై భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. సంబంధిత వాటాదారులు మరియు ప్రయాణికులు ట్రాఫిక్ సజావుగా ఉండేలా పై సలహాను పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు.
డి ప్యూ. కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సైబరాబాద్.

## జై జవాన్, జైకీసాన్ అనే నినాదంతో రైతే ఈ దేశానికి రాజు..

- రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి..




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** భారత కమ్యూనిస్ట్ పార్టీ హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి రామావత్ సక్రు నాయక్ ఆధ్వర్యంలో 154వ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హయత్ నగర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 200 సంవత్సరాల పైచిలుకు బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా అహింస మార్గంలో ఉప్పు సత్యాగ్రహంతో యావత్తు బారత జాతిని తెల్లదొరలను ప్రారదోలడంలో సమాయత్తం చేసి భారత స్వాతంత్ర్యాన్ని తెచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ జై జవాన్, జైకీసాన్ అనే నినాదంతో రైతే ఈ దేశానికి రాజు అని నినదిస్తూనే అర్ధరాత్రి మహిళ ఒంటరిగా ఇంటికి చేరినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కలరహిత మతరహిత సమాజం కోసం పాటుపడిన గాంధీజి నేటి పాలకులు కులాల పేరుతో మతాల పేరుతో మారణ హోమాలను మతోన్మాదుల ప్రభుత్వాలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని మంటకలపి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే పార్టీ లను ఇంటి కి సాగనంపకపోతే గాంధీజి కలలుకన్న స్వరాజ్యం మంట కలుస్తుదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు సరిత, అరుణ, సుజాత, విమల, కళ్యాణి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సుభద్ర, క్రిష్ణ, నాగేష్, శోభన్, సువర్ణ, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
3 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# ఘనంగా 154వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జయచంద్ర చారిటబుల్ ట్రస్ట్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** మహాత్ముని మార్గమే మనకు శ్రీరామరక్ష అని దేవ్ రెడ్డి కమలారెడ్డి అన్నారు. మన జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా సోమవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అహింస మార్గం ద్వారా భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రం తీసుకువచ్చిన మహాత్ముడు అని ఆయన కొనియాడినారు. విదేశీ వస్తు బహిష్కరణ ఉప్పు సత్యాగ్రహం ద్వారా దేశ ప్రజల్లో సమైక్యత భావం ఏర్పడి దేశ ప్రజలంతా ఒక్కతాటిపైకి అందరి నినాదం భారతదేశ స్వతంత్రం అనే విధంగా తీసుకువచ్చిందని అన్నారు. నేడు మన జాతిపిత మహాత్మా గాంధీ మార్గాన్ని ప్రపంచం మొత్తం అనుసరిస్తుందని కొనియాడారు. అహింసాహిత మార్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చారని సుపరిపాలనలో సుపరి పాలనందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్లు గోగిరెడ్డి అంజిరెడ్డి, సురేష్ గౌడ్, మేక సురేందర్, చీర తిరుమలేష్, మాజీ డైరెక్టర్ ఆంతౌజి, కృష్ణమాచారి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోరుగంటి వెంకటేష్, ఎల్బీనగర్ యూత్ ప్రెసిడెంట్ రవి ముదిరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రోజా రెడ్డి, ఉష, వసంత, లక్ష్మి, నాగమణి, మాధవి, కవిత, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి డివిజన్లో జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ వికాస్ నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయచంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలారెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శరత్ చంద్ర, మహిళా నాయకులు శోభ రాణి, జ్యోతి, జయశ్రీ, పావని, సంగీత, అనిత, నాయకులు నరేందర్ రెడ్డి, సంతోష్ యాదవ్, కృష్ణ, గట్టు శ్రీను, రమణారెడ్డి, ప్రవీణ్, కిషన్, శ్రీనివాస్ యాదవ్, సంతోష్, శ్రీను, నాగరాజు, పులికిరణ్, కళ్యాణ్ రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 23 వ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**రంగారెడ్డి జిల్లా: శేర్లింగంపల్లి, వలిగొండ శుభ తెలంగాణ :** ప్రగతి నగర్, దీన బంధు కాలనీలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్(ప్రజాసేవ – అంతిమ లక్ష్యం ,అభివృద్దే మాధ్యేయం
ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ ఈరోజు కూకట్పల్లి డివిజన్ దీనబంధు కాలనీ 40 ఫీట్ రోడ్డు నందు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి 700 వందల మందికి కంటి అద్దాలను ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ధ్యేయం, మా అంతిమ లక్ష్యం, ప్రజా సేవకు ,అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని అధికారం ఉన్న అధికారం లేకున్నా మా పోరాటం ప్రజాసేవ మా ఆలోచన విధానం అభివృద్ధి అని తెలియజేశారు.
మేము చేస్తున్నటువంటి ప్రజాసేవ కార్యక్రమాలను మీరు సద్వినియోగపరచుకొని రేపు జరగబోయే ఎన్నికలలో మమ్ములని ఆశీర్వదించగలరని లబ్ధిదారులను కోరారు.
ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, పర్వతాలు యాదవ్, బాలు యాదవ్, శ్రీహరి యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, మురళి, రమేష్ యాదవ్ ,గోవర్ధన చారి తులసీదాస్, కామరాజు, లోకేష్, కిరణ్ ,అప్పారావు, మనోజ్ ,రాజు, కళ్యాణ్, విష్ణు, సాయి, శ్రీలత, కల్పనా మొదలగు వారు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేస్తూ..మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి....

**కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్...**




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ (%ఖఔజీ అయబ%) అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీడిమెట్ల విలేజ్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోవడాన్ని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా ఉన్నటువంటి జర్నలిస్టుల భద్రత ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయడంతో పాటు అక్రిడేటెడ్ జర్నలిస్టులకు వెంటనే రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ దాడులకు పాల్పడే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సీనియర్ పాత్రికేయులు వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు దయాకర్, నాగేంద్ర చారి, నరేందర్ రాజ్. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ట్రెజరర్ శేషారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింహులు, కల్కి మూర్తి, సైదులు, దత్తు, గ్రంథాలు, నాగరాజు, నాగరాజు, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత మొదటిసారిగా హైదరాబాద్ కు విచ్చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావ్ కి శంషాబాద్ విమానాశ్రయం లో స్వాగతం పలికిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ మరియు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

# పులిగిల్లలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ యొక్క జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో దేశం కోసం తన జీవితాన్ని అర్పించిన జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బండారు ఎల్లయ్య, నాగిళ్ల కృష్ణమూర్తి, పైళ్ల రవీందర్ రెడ్డి, పైళ్ల మల్లారెడ్డి, పైల గణపతి రెడ్డి,వాకిటి వెంకటరెడ్డి, బోబ్బల కృష్ణారెడ్డి, కొలను రాంరెడ్డి, వేముల అమరేందర్, చంద్రారెడ్డి వడ్డేమాన్ మహేందర్, వేముల బిక్షపతి, కొమ్మిడి కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎస్.ఆర్ హాస్పిటల్ ఎన్ఎక్స్ హైదరాబాద్ క్లెఫ్టీ సొసైటీ స్కూల్ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి..

## శ్రీ జయ చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేసిన కమలమ్మ..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా శ్రీ జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ అంజిరెడ్డి కాలనీ లో ఉన్నటువంటి డా. కొసల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జి.ఎస్.ఆర్ హాస్పిటల్ ఎన్ఎక్స్ హైదరాబాద్ క్లెఫ్టీ సొసైటీ స్కూల్ లో సోమవారం నాడు విద్యార్థులకు, పిల్లలకు (పుట్టుకతోనే గ్రహణ మొర్రి తో జన్మించిన ) పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మీ అంగవైకల్యాన్ని జయించి మీలో ఒకరు డాక్టర్, ఒక ఏపీఎస్, ఒక ఐఏఎస్, ఒక సాఫ్ట్ వేర్ రంగాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. వైకల్యం ఉన్న ఇతరులకు మీరు ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్మాన్ ఘాట్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, చంపాపెట్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్లు గోగిరెడ్డి అంజిరెడ్డి, సురేష్ గౌడ్, మేక సురేందర్, చీర తిరుమలేష్, ఎల్బీనగర్ యూత్ ప్రెసిడెంట్ రవి ముదిరాజ్ ,మహిళ విభాగం అధ్యక్షురాలు రోజా రెడ్డి, ఉషా, వసంత, ఉమా మహేష్, అంజి రెడ్డి కాలనీ అధ్యక్షుడు శ్రీపతి రఘుపతి రెడ్డి, కాలనీ వాసులు నారాయణరెడ్డి, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సప్తవింశత 27వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రము ఆవిష్కరణ...



**శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్లోని శ్రీ చక్ర సహిత మహమ్మాయి రాజరాజేశ్వరి దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సప్తవింశత 27వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రమును ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్, ఆలయ అధ్యక్షులు ఆగమయ్య, అర్చకులు విశ్వేశ్వరయ్య, బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రారంద మహేష్, బీజేపీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు జనార్దన్, నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, వస్పరి వెంకటేష్, సురేష్, అరుణ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..



**ఎల్బీనగర్, వలిగొండ శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్లో జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతి సందర్భంగా చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువనాయకుల ఆద్వర్యంలో చంపాపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి, ఎస్ఐ అశోక్ హాజరై మహత్మ గాంధిజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా నివాళులు అర్పించిన వారిలో రామలక్ష్మణ్, దర్వేష్ ఖాన్, ఖాదర్, హుస్సేన్ యాదవ్, గుమ్మడవెల్లి సాయి కిరణ్, హబీబ్, మణి గౌడ్, ఆఫ్రిద్, ఆసిఫ్, పాండు, కృష్ణ, సత్యనారాయణ, యాదగిరి, నాగరాజు, కృష్ణా యాదవ్, బైగళ్ల రవి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# జియో టవర్ నిర్లక్ష్యం.. విద్యుత్ షాక్ తో పాడి ఎద్దు మృతి

- టవర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి



**నర్సింహులపేట, వలిగొండ శుభ తెలంగాణ :** టవర్ నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ తో పాడి ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రైతు బొబ్బ పద్మ కు చెందిన కాడేద్లు మేత వేసుకుండగా, పక్కనే ఉన్న జియో టవర్ లో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫారంనకు ఎర్త్ ఫెయిల్ అయి ఎలక్ట్రికల్ షాక్ తగిలి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. ఎలక్ట్రికల్ షాక్ తో ఎద్దు ఊపిరితో అల్లాడుతుండగా ఇద్దరు వ్యక్తులు తమ చేతి రుమాలతో ఆపే ప్రయత్నం చేయాగా విద్యుత్ షాక్ తో బయటపడ్డారు. దీంతో రూ.70 వేల విలువ గల ఎద్దు చనిపోయిందంటూ రైతు పద్మ కన్నీటి పర్వంతమైంది. సంఘటన స్థలానికి పశువైద్యాధికారి డాక్టర్ సౌమ్య చందర్ సందర్శించి పోస్టుమార్టం నిర్వహించారు. మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సైదులు పంచనామ రిపోర్టును అందజేశారు. అనంతరం రైతు పద్మ మాట్లాడుతూ.. జియో టవర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని, టవర్ యజమానుల నిర్లక్ష్యం వల్లనే ఎద్దు మృతి చెందిందని, టవర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకుంది.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

● మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో



**వలిగొండ శుభ తెలంగాణ :** వలిగొండ మండల కేంద్రంలోని వెల్వర్తి రోడ్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్ముడు అని ఆయనను కొనియాడినారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు శ్రీను, మునుకుంట్ల అశోక్, దేగల అంజయ్య ,పాలకూర్ల వెంకటేశం బత్తినీ నగేష్ వేణు నరసింహ సిలుగూరి సత్తిరెడ్డి కాంట్రాక్టు నరసింహ నరేందర్ కొత్తపెల్లి దశరథ బొల్లు శ్రీను తదితరులు నాయకులు పాల్గొన్నారు

# తాళ్ల సింగారంలో శాంతిదూతకి ఘనంగా జయంతి వేడుకలు



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :** .కాలి నడకతో దేశాన్ని చుట్టేసి అహింస లేకుండా బానిస బతుకులకు చరమ గీతం పాడి నిద్రిస్తున్న దేశాన్ని జాగృతం చేసిన భారత జాతి పీత మన శాంతి దూత మాహత్మ గాంధీ అని చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొసనం భాస్కర్ రెడ్డి ,దొనకొండ బాలయ్య ,సుక్క నరసింహ, బొంగు ప్రవీణ్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, దొనకొండ యాదయ్య ,దొనకొండ చింటూ, బొంగు లచ్చయ్య, సుర్వి స్వామి, సరిపల్లి సాయిలు, సుక్క రామచంద్రం ,దోతి హరీష్, మట్టపల్లి సైదులు, గుండ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మానవత దృక్పథంతో లారీల అడ్డ తొలగింపు..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** లారీల అడ్డ పోవాలి మనమందరం బాగుండాలి అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే అన్నారు. సోమవారం రోజు ఆటోనగర్ ఇసుక లారీల అడ్డయందు చుట్టుపక్కల 21 కాలనీవాసులు, లారీ యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ ఇసుక లారీల అడ్డను తొలగించి తమకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ లారీల అడ్డ వేరొక చోటుకు బదిలీ అవుతుంది. లారీల అడ్డవల్ల చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మానవత దృక్పథంతో లారీల అడ్డ తొలగింపునకు సహకరించాలని పక్కనే తాత్కాలిక టీఎస్ఐఐసి వారి నిబంధనలకు కట్టుబడి వారి సౌకర్యవంతమైన స్థలాన్ని లారీలో అడ్డగా మార్చబడుతుందని తెలిపారు. ప్రాథమికంగా చిన్న ఇబ్బందులు ఏర్పడ్డ అక్కడ కూడా వారికి తగు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు రాబోయే రోజుల్లో ఔటర్ రింగ్ రోడ్ అవతల ఇసుక లారీలకు శాశ్వత స్థలం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇసుక లారీల అసోసియేషన్ సంఘం సభ్యులు కూడా అంగీకారం తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని రాజకీయాలు చేసినా అపోహలు నమోదు అని అభివృద్ధి ఆపలేరు అని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అనంతరెడ్డి, డిసీపీ లు సాయిశ్రీ, శ్రీనివాస్, ఆర్టిఏ రఘునందన్, మాజీ కార్పొరేటర్ తిరుమలరెడ్డి, హయత్ నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, బారాస డివిజన్ మహిళా అధ్యక్షురాలు అంజలి, ఏసీపీ లు భీమిరెడ్డి, నవీన్ రెడ్డి, సిఐ జలంధర్ రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షులు నందా రెడ్డి, ఉపాధ్యక్షులు యాదగిరి, సభ్యులు రామ్ రెడ్డి, జగదీష్, శ్రావణ్, లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సుధాకర్, ప్రవీణ్ గౌడ్, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, గుజ్జ జగన్ మోహన్, వివిధ విభాగాల అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ని ఖండిస్తూ గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం - ఎండి హన్ను బాయ్

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గాంధీ పార్క్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి హన్నుబాయ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.గాంధీ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బ్యాడ్జీలతో నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం కార్యకర్తలు వినూత్న రీతిలో సోమవారం చౌటుప్పల్ గాంధీ పార్కులోని గాంధీ విగ్రహం ముందు నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఎండీ హన్నుబాయి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుని ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం ను తీవ్రంగా ఖండిస్తూ,మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. రాజ్యాంగంలోని చట్టాలను గౌరవించే స్థాయిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లేదన్నారు.ఇటువంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు ఎంతో దూరం లేదని, రాబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పట్ల పార్టీ కార్యదర్శి సిల్వర్ నరసింహ్మ,సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, మల్లారెడ్డి,మారుగోని అశోక్ గౌడ్,ఎడ్ల రామ్ రెడ్డి,పోలోజు గోవింద చారి, వర్కాల వెంకటేశం, తడక కోటేశ్వర,సిల్వేరు రాజు, గంగాపురం దశరథ,నరసింహ్మ రెడ్డి, బిక్షపతి, భూపాల్ పాల్గొన్నారు.



# దుండిగల్ లో హెూం శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ చేతుల మీదుగా 3వ విడత డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి...





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ లో హెూమ్ శాఖా మంత్రి వర్యులు మహమూద్ అలీ ముఖ్య అతిథిగా,జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,జోనల్ కమిషనర్ మమత ,ప్రభుత్వ విప్ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ,కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ,దుండిగల్ మున్సిపల్ ఛైర్పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష ,నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ,నియోజికవర్గం ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా 3వ విడత డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణి ప్రారంభించి, కుత్బుల్లాపూర్ ,సనత్ నగర్,కూకట్ పల్లి నియోజికవర్గలకు సంబంధించి మొత్తం 3,142 ఇళ్ళ పంపిణీకి గానూ నిజాంపేట్,బాచుపల్లి,కైజర్ నగర్ లోని డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాన లక్ష్యమని,నిరుపేదలైన వారికి ప్రభుత్వం తరుపున రెండు పడక గదుల ఇల్లు నిర్మించి,వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు పంపిణీ చేసే బాధ్యత మన బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని తెలిపి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి డిప్యూటీ మేయర్,ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కొంపల్లి మున్సిపల్ చైర్మెన్, జి హెచ్ ఎం సి కార్పొరేటర్లు,బిఆర్ఎస్ అధ్యక్షులు,ఆయా డివిజన్ అధ్యక్షులు మరియు అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు,వివిధ శాఖల అధికారులు,జిల్లా మరియు నియోజికవర్గం గౌరవ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,పార్టీ శ్రేణులు,అభిమానులు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలుపుతున్నాను

బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్



**శుభ తెలంగాణ :** సమైక్యాంధ్ర సమగ్ర అభివృద్ధి సాధకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అయిన నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రి సెంట్రల్ జైల్లో తన అక్రమ అరెస్టు చర్య పై న్యాయపోరాటం చేస్తూ గాంధీ జయంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. వారితోపాటు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి , కుమారుడు నారా లోకేష్ సైతం న్యాయం కోసం సత్యాగ్రహ దీక్షను చేపట్టారు వీరి ముగ్గురి సత్యాగ్రహ దీక్షలకు నేను ఒక సమర్థుడైన పాలకూడిపట్ల అభిమానిగా, క్రమశిక్షణ గల ప్రజా నాయకుడిగా, వారితో కలిసి నడిచిన వ్యక్తిగా హృదయపూర్వకంగా వారి దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్నాను. ఒక క్రమశిక్షణ గల పౌరుడిగా ఇది నా బాధ్యతగా భావిస్తున్నాను. సాధ్యమైనంత తొందరగా బాబు ఈ కేసుల నుంచి బయటపడాలని కోరుకుంటున్నాను.

# గజ్జల యోగానంద్ ఫౌండేషన్ మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** భారీగా తారలివచ్చిన యువత

3000 పైగా పాల్గొన్న యువత - 1200 పైగా ఎంపికలు.

యువతకు ఉపాధి కల్పించడం లో ప్రభుత్వం విఫలం– గజ్జల యోగానంద్

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో గజ్జల యోగానంద్ ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ గజ్జల యోగానంద్ ఆధ్వర్యంలో, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో స్థానిక జెనిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ మదీనాగూడ, చందానగర్ నందు ఆదివారం నిర్వహించారు.

ఈ జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలు, ఐటి, సాఫ్ట్ వేర్, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫార్మా, టెక్నికల్, కోర్ జాబ్స్, మ్యానుఫ్యాక్చరింగ్, హెూటల్ మేనేజ్మెంట్, నర్సింగ్/హాస్పిటల్, సేల్స్/మార్కెటింగ్, లాజిస్టిక్స్, బిపిఒ/కెపిఓ ఇలా వివిధ రంగాలకు సంబంధించిన సంస్థలు పాల్గొన్నాయి.

పదవతరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బి.టెక్, ఎంసిఏ, ఫార్మసీ, హెూటల్ మేనేజ్మెంట్ వివిధ కోర్సులు చదివి, ఉద్యోగ అన్వేషణలో ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి 3000 మందికి పైగా యువత పాల్గొనగా 800 మందికి పైగా ఎంపిక కాగా దాదాపు 1000 యువత దరఖాస్తులను పరిశీలనలో ఉన్నటు గజ్జల యోగానంద్ ఫౌండేషన్ వారు తెలియజేశారు.

యువత తమ ఎంచుకున్న రంగాలలో మరింత అనుభవం పెంపొందించడానికి వివిధ రంగాల నిపుణులచే కెరియర్ కౌన్సిలింగ్ ప్రోగ్రామ్ ఈ సందర్భంగా ఏర్పాటు చేయడం ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా కరోనా సమయంలో 60 వేల పైగా కుటుంబాలకు నిత్యావసర సరుకులు, మాస్కులు, స్యానిటైజర్లు ప్రజలకు పంపిణి చేయడం జరిగిందని, వివిధ సంస్థల సహకారంతో,మహిళలకు మరియు యువకులకు సాధికారత ఇచ్చే నేపథ్యంలో గతంలో పలు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, శేరిలింగంపల్లి లో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు.



స్వచ్ఛంద సంస్థలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా అడుగులు వేస్తుంటే, ప్రభుత్వం నిద్రపోతుందా అని యోగానంద్ ప్రశ్నించారు?. నోటిఫికేషన్ లు ఇచ్చామని ప్రగల్బాలు పాలకడమే తప్ప ఆచరణలో ప్రభుత్వం విఫలం ఐయ్యిందని, పేపర్ లీకేజీ లు చేసి, ప్రభుత్వం యువత భవిష్యతుతో చలగాటమాడుతుంది అని యోగానంద్ విచారణ వ్యక్తం చేశారు.

జాబ్ మేళా లో పెద్ద సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గజ్జల యోగానంద్ ఫౌండేషన్ వాలంటీర్స్ లను, ఐ టి పీపుల్ నెట్వర్క్ మరియు వాసవి ఇంటర్నేషనల్ వాలంటీర్స్ లను గజ్జల యోగానంద్ అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు గజ్జల యోగానంద్ ఆఫర్ లెటర్స్ ను అందించారు, ఈ సందర్భంగా వారు గజ్జల యోగానంద్ ఫౌండేషన్ ట్రస్టి గజ్జల యోగానంద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

ఇక ముందు కూడా ప్రజలకు తమ ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని, పలు సేవ కార్యక్రమాలు చేపడుతుందని, ప్రజా సమస్యలను అధికారల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలను పరిష్కరించడంలో క్రియా శీలక పాత్ర పోషిస్తుందని, గజ్జల యోగానంద్ తెలియజేశారు.

# చెన్నై యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు




**వలిగొండ శుభ తెలంగాణ :** భారతదేశానికి ద్రాస్య సుంకలాలను తెంచి స్వేచ్ఛ వాతావరణాన్ని కల్పించిన జాతిపిత గాంధీ అని ఆయన జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పరిధిలోని వెలువర్తి గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ శౌరి అన్నారు. చెన్నై యూత్ అసోసియేషన్ వెలువర్తి ఆధ్వర్యంలో నెలకొల్పిన గాంధీ విగ్రహం వద్ద యూత్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవ సందర్భంగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి గాంధీ అని, ఆయన జీవితం నేటి తరాలకు ఆదర్శమని ఆమె అన్నారు. ముందుగా జాతీయ జెండాను చెన్నై యూత్ అసోసియేషన్ వెలువర్తి అధ్యక్షులు గంగాధరి నరసింహ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, బొడ్డు వెంకటరమణారెడ్డి, వార్డు సభ్యులు గుర్రాల రాములు, కల్కూరి ముత్యాలు, పరకాల కవిత వెంకటేశం, బూడిద బిక్షమయ్య, విద్యా కమిటీ చైర్మన్ కడవేరు యాదగిరి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్కూరి రాములు, కల్కూరి చంద్రయ్య, ఎడవెల్లి యాదగిరి, పిట్టల కుమార్, గంగదారి జగదీష్, చంద్రశేఖర్, హరికృష్ణ, నరేష్, శ్రీశైలం, మల్లం వెంకటేశం, గంగాధారి మల్లయ్య, గంగదారి లింగయ్య, కల్కూరి విక్రమ్, భీమగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com